# రుధిరం కార్చిన కళ్ళు

## పాలకూర సీతాలత

పున్నయ్య గారిని చూస్తూనే తలవంచుకున్నాడు చంద్రమోహన్. అప్పుడే ఇంట్లో అడుగు పెట్టిన కొడుకు వంక ఎంతో ఆశతో చూసిన పున్నయ్య గారికి కొడుకు తలవంచుకోవడం కొంచెం బాధాకరం అన్పించింది.

"ఏరా..ఎలాచేశావు ఇంటర్వ్యూ?" అడిగేరు ఆశగా.

"బాగాచేశాను. చాలా బాగాచేశాను.. అయినాసరే.. ఈ ఉద్యోగం రాదు.." అన్నాడు చంద్రమోహన్ నమ్మకంగా.

అలా అంటున్నపుడు ఎంత దాచుకుందామని ప్రయత్నించినా దాగని బాధ తాలూకు, జీర స్పష్టమైంది.

పున్నయ్యగారు ఆశ్చర్యంగా కొడుకు ముఖంలోకి చూసేరు.

"అవును నాన్నా.. ఇది వరకు వెళ్ళిన ఇంటర్వ్యూలు ఎంత బాగా చేశానో ఇదీ అంతే బాగాచేశాను. వాటికి ఉద్యోగంరాలేదు కనుక దీనికీ రాదు.."

పున్నయ్యగారు బాధగా విరిగిన తన కాలుకి వెయ్యబడ్డ ప్లాస్టర్ వంక చూసేరు.

ఆయన రిటైరు అయిన బడిపంతులు. జీతం అంతంతమాత్రం అయినా ఆయనకున్న బాధ్యతలు తక్కువేంకాదు. ఇద్దరు ఆడపిల్లలకు పెళ్ళిచేసి చాలాభాగం చితికిపోయారు. రిటైరుఅయ్యే సమయానికి కొడుక్కి ఉద్యోగం వస్తుందనీ, తన బాధ్యతలు వాడు స్వీకరిస్తాడనీ ఆశించేరు కానీ గత ఏడాదిగా ఎంత ప్రయత్నం చేస్తున్నా చంద్రమోహన్‌కి ఉద్యోగం దొరకలేదు. పెళ్ళి చెయ్యడంకోసం ఇంకో ఆడపిల్ల వుండిపోయింది. అనారోగ్యం విషయంలో ఆయన భార్య, తల్లి అనునిత్యం పోటీ పడుతూ వుంటారు. అందుకే రిటైరు అయిపోయినా ఒక చిన్న ఉద్యోగం సంపాదించుకున్నారు. కానీ నెలరోజులక్రితం ఒక రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో ఆ ఆధారం కూడా దూరం అయ్యింది.

"మీరు చేస్తున్న ఉద్యోగం ఏదో దుకాణంలోనే కదా..మీకు ఇలా కాలు విరిగిందని చెప్పి ఆ ఉద్యోగం నాకు ఇయ్యమంటాను.." అన్నాడు చంద్రమోహన్ నిరాశగా నిట్టూర్చి.

"ఆ అదృష్టం కూడా లేదు. ఆ ఉద్యోగం మరొకరికి ఇచ్చినట్లు నాకు నమ్మకంగా తెల్సింది." అన్నారు ఆయన.

ఆ దారి కూడా మూతపడి పోయినందుకు చింతించాడు చంద్రమోహన్.

"మరో ఇంటర్వ్యూ కూడా వుంది కదూ.." అడిగేరు పున్నయ్యగారు విరిగిన కాలు మీంచి దృష్టి కొడుకు వైపు మళ్ళించి.

"అవును..మరో పది రోజుల తర్వాత.." అన్నాడు చంద్రమోహన్.

లోపలకు వెళ్ళిపోయాడు చంద్రమోహన్.

కూర్చున్న కుర్చీలోనే వెనక్కు జారగిలపడి కళ్ళు మూసుకున్నారు పున్నయ్యగారు. అయిదు నిముషాల తర్వాత లోపల్నుంచి ఆయన భార్య వచ్చింది.

"చంద్రం ధోరణి అర్థం కావటంలేదు. ఇంటర్వ్యూ బాగా చేశానని అంటాడు. ఉద్యోగం రాదని అంటాడు.." అంది ఆమె.

కళ్ళు తెరిచి భార్యవంక చూసేరు ఆయన విషాదంగానవ్వి.

"వాడిలో పెరిగిపోతున్న నిరాశకు అది తార్కాణం. ఆ నిరాశ మరింతగా పెరిగి వాడి మనసుమీద చెడు ప్రభావం చూపించకముందే ఏదైనా ఉద్యోగం వస్తే బాగుండును" అన్నారు.

"పోనీ..ఎవరికయినా చెప్పకూడదండీ?" సలహా ఇచ్చింది శుభ్రపద.

"చెప్పడానికి మనకు ఏ గొప్పవాడు తెలుసుకనుక? నా దగ్గర చదువుకున్న వాళ్ళు కొందరు పెద్ద ఉద్యోగాలలో వున్నా ఈ రోజు వాళ్ళు నన్ను పలకరించడానికి కూడా ఇష్టపడటంలేదు. ఇది ప్రత్యక్షంగా నేను గ్రహించిన సత్యం. అందుకే ఏమీ చెయ్యలేక చేతులు కూడా విరిగిన వాడిలా ఇలా కూర్చుండిపోయాను.." అన్నారు.

భర్త మాటలు ఆమెలో బాధను రేపాయి. ఆయన భుజంమీద ఆప్యాయంగా చెయ్యివేసింది ఆమె.

చంద్రమోహన్ కూడా తనలో తాను బాగా మథనపడసాగేడు.

హుం ఈ రోజుల్లో చదువుకున్న చదువు ఉద్యోగం కోసం అప్లయ్ చెయ్యడానికి మాత్రం అర్హత కలిగిస్తోంది. ఆ తర్వాత భవిష్యత్తు అంతా అదృష్టంమీద, లేదా రికమండేషన్ మీదా అదీ కాదంటే లక్ష్మీదేవి చేతిలోనూ వుంటున్నాయి. తండ్రి భుజాలమీదవున్న బరువు తాను మొయ్యాలని తహతహలాడుతున్నా ఆ శుభ గడియలు వచ్చే ఆశలు కనుచూపుమేరలో కన్పించటంలేదు. తనకు ఏం తక్కువ? ప్రతి ఇంటర్వ్యూకూడా చక్కగా చేశాడు. అయినా ఫలితం శూన్యం అవుతోంది.

ఉద్యోగం మీద ఆధారపడకుండా స్వయంగా ఏదైనా వ్యాపారం చెయ్యాలన్న ఆలోచన కూడా తనకు వుంది. అందుకు కావల్సిన పెట్టుబడి ఎక్కడనుంచి తీసుకురావాలో తెలియక చేతులు ముడుచుకోవాల్సి వచ్చింది. బ్యాంకు వాళ్ళు అప్పు ఇస్తారని విని ఆశతో అటు వెళ్ళాడు. బ్యాంకు మేనేజరు అతన్ని మర్యాదచేసి కూర్చోబెట్టి అతని పథకాన్ని ఆమోదించి మెచ్చుకున్నాడు. అప్పు అడిగిన తర్వాత.

"అందుకు గ్యారంటీగా ఆస్తి వుందా?" అని అడిగేడు.

చంద్రమోహన్‌కి ముఖం వేలాడేయవల్సి వచ్చింది. ఆయనేవుంటే మంగలి ఎందుకన్న సామెతలా ఆస్తే వుంటే తనకు అప్పు తీసుకోవల్సిన అవసరం ఏముంది?

లేదన్నాడు. బ్యాంకు మేనేజరు 'సారీ' చెప్పాడు.

"పోనీ మీరు బలహీన వర్గానికి చెందినవారా?" అడిగేడు.

"కాదు"

"వెనుకబడిన జాతివారా?

"కానేకాదు.."

"అయితే మీకు నేను ఏ రకంగానూ సహాయం చెయ్యలేను.."

అవునుమరి! అతను మాత్రం ఏం చేస్తాడు? రూల్సు ప్రకారం పోవాలి కదా.

'థాంక్స్' అని వచ్చేశాడు.

చదువుకుంటున్నప్పుడు ఎన్నెన్ని కలలుకన్నాడు!

తన తెలివి తేటలకు ముచ్చటపడి అందరూ ముందుకు వచ్చి పోటీ పడుతూ మా కంపెనీలో చేరండి అని అంటారని ఆశించకపోయినా తప్పకుండా ఏదో ఒక ఉద్యోగం దొరుకుతుందని ఆశించాడు.

జనాభా అధికం..అవకాశాలు స్వల్పం..

అందుకే ఈ దారుణ పరిస్థితి.

ఎలాంటి ప్రత్యేకతా లేకుండా రోజులు గడిచిపోతున్నాయి. ఒక్కొక్కరోజు గడుస్తున్న కొద్దీ తనలో ఒక్కొక్క మెట్టుగా పెరుగుతున్న నిరాశ..

ఈ పరిస్థితికి అంతం వుందా?

"అప్పుడే అతని మనసులో ఒక మెరుపు వచ్చింది. స్వంతంగా వ్యాపారం చెయ్యడం లేదా ఇంటర్వ్యూలకు వెళ్తూ ఉద్యోగం సంపాదించుకోగలగడం వీటిల్లో

**అవమానం చేసినట్లువుతుంది. నేను ఎలాగూ పెద్ద చదువులు చదవలేకపోయాను. అందుకే పెద్ద చదువులు చదివిన వాళ్ళను గౌరవిస్తాను. కనుక ఉద్యోగం ఇయ్యను అన్నాడతను. చిన్నగా మూలిగాడు చంద్ర మోహన్.**



తనకు అపజయం ఎదురయ్యింది.

ఈ పట్నంలో ఎన్నో దుకాణాలు వున్నాయి. ఏ దుకాణంలో అయినా పద్దులు రాసే ఉద్యోగమో, లేక సేల్సుమేన్ ఉద్యోగమో సంపాదించుకోగలిగితే.. అవును. తను అందుకు ప్రయత్నించాలి. అందులో తప్పులేదు.

తనకు వున్న అర్హత ఆ ఉద్యోగానికి ఎక్కువ అవుతుందని అనుకుంటే తను ఆ అర్హత గురించి మర్చిపోవడానికి కూడా సిద్ధమే.

అలాంటి ఉద్యోగం చేయవల్సి వస్తున్నందుకు తనకు బాధలేదు.

సంపాదన ఎంత వుంటుందన్నది కూడా తను ఆలోచించకూడదు. ఎంతో కొంత..

అసలు లేని దానికంటే నయం కదా.

లేని బావకంటే గుడ్డి మావమేలు అని సామెత.

తనేం దోపిడీ చెయ్యదల్చుకోలేదు. కనుక సిగ్గుపడవక్కరలేదు.

తనేం తప్పు పనిచేయడు. కనుక తను మనస్సాక్షితో గొడవపడే ప్రశక్తిలేదు.

తనకోసం తనమీదే ఆశపెట్టుకుని బ్రతుకుతున్న తన తల్లిదండ్రులకోసం ఎంత తక్కువ జీతం వచ్చినా అది ఎంత చిన్న ఉద్యోగం అయినా ఫర్వాలేదు.

ఈ ఆలోచన కలగగానే కొంచెం మనోబలం కల్గింది.

ఇంకా ఆలస్యం ఎందుకు ఆ ప్రయత్నాలు ఏవో రేపట్నుంచే మొదలు పెట్టాలి. దానిగురించే ఆలోచిస్తూ నిద్రపోయాడు చంద్రమోహన్.

* * *

ఆ మర్నాడు ఉదయం లేచి, కాలకృత్యాలు తీర్చుకుని, బట్టలు మార్చుకుని బయలు దేరాడు.

కొడుకు ఎక్కడికో పొద్దున్నే ప్రయాణం కట్టడం గమనించిన పున్నయ్యగారు.

"వెళ్ళేముందు అలా అడగటం తప్పేకానీ..ఎందాకా వెళ్తున్నావేం?..." అన్నారు. చిన్నగా నవ్వాడు చంద్రమోహన్.

"అడగండి నాన్నా.. ఫర్వాలేదు..అలాంటి మూఢనమ్మకాలమీద నాకు విశ్వాసం లేదు. పనిమీద బయటకు వెళ్తున్నాను. చాలా అత్యవసరమైన పనిమీద.. బహుశా సాయంత్రందాకా రాను... నా ప్రయత్నాల గురించి సాయంత్రం చెప్తాను..." అన్నాడు. కొడుకు దుకాణాలన్నీ తిరిగి ఉద్యోగంకోసం ప్రయత్నించబోతున్నాడని పున్నయ్యగారు ఊహించలేదుకానీ ఏదో ఉద్యోగ ప్రయత్నం మీదే వెళ్తున్నాడని అనుకున్నారు. అందుకే.

"శుభం" నీ పని సానుకూలం కావాలని కోరుకుంటున్నాను.." అన్నారు.

తల్లితో కూడా చెప్పి రోడ్డుమీదకు వచ్చాడు.

కొండంత ఆశ మనసులో నింపుకుని మెయిన్‌బజారు దగ్గరకు వచ్చాడు.

అక్కడ ముందుగా ఒక మెడికల్‌షాప్ కన్పించింది.

వెళ్లాడు.

"ఏంకావాలి? మందుల చీటి ఏదీ?" అడిగేడు ఒకాయన.

"అబ్బే..నాకు మందులు వద్దు..." అన్నాడు చంద్రమోహన్ చిన్నగా.

దుకాణంలోని వ్యక్తి ఆశ్చర్యపోయాడు.

నిజమే మరి..మందుల షాపుకి వచ్చి మందులు వద్దని అనే వాడివంక ఎవరైనా ఆశ్చర్యంగా చూస్తారు.

"మరి..ఏంకావాలి?"

"ఉద్యోగం"

"ఉద్యోగమా?"
"అవును..."
"సారీ మా కొట్లో ఉద్యోగం ఖాళీగా ఉందని మేం చెప్పలేదే..."
"మీరు చెప్పారని కాదు... నా అదృష్టం ఎలావుందో అని పరీక్షించుకుంటూ ప్రతీ షాపూ తిరగాలని నిర్ణయించుకున్నాను. నాకు ఇంగ్లీషు వొచ్చు. మీరు ఏదైనా దారి చూపించగల్గితే మీ మేలు మరువను. చాలా కష్టాల్లో ఉన్నాను..." అన్నాడు నమ్రతగా.
"సారీ... ఈ కొట్లో పనిచేస్తున్న నలుగురినీ చూశారా... వాళ్ళు మా బంధువులే.. వాళ్ళకూ ఏ ఉద్యోగమూ దొరక్కపోతే నేను ఆదుకున్నాను..."
"నన్నూ ఆదుకోండి..."
చెప్పానుకదా.... వీలుపడదని... అయిదో వ్యక్తికి పనిలేదు. మరొకచోట ప్రయత్నం చెయ్యండి..."
"థాంక్యూ..." అని చెప్పివచ్చేశాడు.
అతను కొంచెం కూడా నిరాశ పడలేదు. తన ఈ కొత్త ప్రయత్నం తొలి మెట్టులోనే విజయం సాధిస్తుందని అతను దురాశ పడలేదు. చెట్టున కాచి వున్న పండుని చేతిలోకి తెచ్చుకోవాలంటే చాలా రాళ్ళు విసరవల్సి ఉంటుందని తెలుసు. మరొక దుకాణంలోకి వెళ్ళాడు. లాభం లేకపోయింది.
ఇంకో దుకాణంలోకి వెళ్ళాడు. పని జరగలేదు.
అలా పదిహేను దుకాణాలు తిరిగేసరికి మధ్యాహ్నం అయింది. అతను ఇంటికివెళ్ళి భోజనం చెయ్యదల్చుకోలేదు.
తన దగ్గర ఉన్న ఒకే ఒక్క రూపాయి పెట్టి "టీ" తాగాలని అనుకున్నాడు.
హోటల్లోకి వెళ్ళాడు.
'టీ'తాగి డబ్బులు ఇస్తూ అక్కడా ప్రయత్నించాడు.
"ఏం చదువుకున్నావు?" అడిగేడు అతను.
చెప్పాడు చంద్రమోహన్.
"ఆ చదువు చదివిన వ్యక్తికి నా హోటల్లో సర్వరు పోస్టు ఒకటి ఖాళీగా వున్నా ఇయ్యలేను. అలా చేస్తే సరస్వతీదేవికి అవమానం చేసినట్లు అవుతుంది. నేను ఎలాగూ పెద్ద చదువులు చదవలేకపోయాను. అందుకే పెద్ద చదువులు చదివిన వాళ్ళను గౌరవిస్తాను... కనుక ఉద్యోగం ఇయ్యను..." అన్నాడు అతను. చిన్నగా నూలిగాడు చంద్రమోహన్.
"నేను సర్వరు ఉద్యోగం చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాను. మీరు నాకు ఆ ఉద్యోగం ఇస్తే నన్ను గౌరవించా రని అనుకుంటాను. నేను చాలా ఇబ్బందుల్లో ఉన్నాను. ఎంతో కొంత సంపాదించకపోతే మా కుటుంబం నడిరోడ్డు మీద ఉంటుంది. మీరు చాలా మంచివారులా తోస్తున్నారు. నేను చదివిన చదువు ఏమిటో మరిచిపోవడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అన్నాడు చంద్రమోహన్.
హోటల్ అతను ఏదో ఆలోచిస్తున్నాడు.
చంద్రమోహన్‌లో కొంచెం ఆశ కల్గింది. అతను ఇంకా ఆలోచిస్తూ ఉన్నాడు కనుక తన పని జరిగిపోతుందన్న నమ్మకం కల్గుతోంది.
"నాకులాంటి కుర్రాడివి. నిన్ను చూస్తే నాకు సద్భావం కలుగుతోంది. ఇంత చిన్న వయసులో కుటుంబం గురించీ, ఆ బాధ్యతల గురించీ ఆలోచిస్తున్న నిన్ను చూస్తే నాకు ముచ్చట కలుగుతోంది. నిన్ను ఆదుకోవాలనీ వుంది...కానీ నీ చదువు...." చంద్రమోహన్ బాధగా అన్నాడు.
"నేను ఆ చదువు చదవకపోయినా బాగుండును. ఈరోజు మీరు ఇంతగా ఆలోచించకుండా నేను అడిగిన వెంటనే సర్వరు ఉద్యోగం ఇచ్చివుండేవారు..."
"నీకు ఉద్యోగం అవసరమా?"
"అవసరం కాదు... చాలా అవసరం.. నా కుటుంబ పరిస్థితి ఏమిటంటే..." అంటూ వివరంగా చెప్పాడు.
అంతా విని దీర్ఘంగా ఆలోచించాడు ఆ హోటల్ వ్యక్తి. అతని పేరు నగజతనయరావు. మంచి మనసు కల వ్యక్తి. చంద్రమోహన్ చెప్పిన వివరాలు వినేసరికి అతని మనసు కరిగిపోయింది.
"సరే నీకు సర్వర్ ఉద్యోగం ఇస్తాను. కానీ నేను ఇచ్చే జీతం చాలా స్వల్పం" అన్నాడు.
"ఫరవాలేదు. ఎంతో కొంత ఆర్జిస్తూ ఇల్లు చెట్టు కురావడమే నా ప్రస్తుత సమస్య. ఆ సంపాదనతో జీవిస్తున్నవాళ్ళు చాలా మంది వున్నారు. నేను వాళ్ళలో ఒకడిని అవుతాను. అందరూ పల్లకీ ఎక్కాలని సంబరపడితే ఇక మోసే బోయీలు ఎవరు" అన్నాడు చంద్రమోహన్.
చంద్రమోహన్ మాట తీరుకు ముగ్ధుడు అయినట్లు చూసాడు నగజతనయరావు.
"సరే... రేపట్నుంచి పనిలో చేరు. కొత్తలో కొంచెం ఇబ్బందిగా వుండవచ్చు కానీ ఆ తర్వాత అదే అలవాటు అయిపోతుంది. ఎవరు ఏ ఆర్డరు ఇచ్చారో జాగ్రత్తగా గుర్తుపెట్టుకుని ఆ టిఫిను వాళ్ళకు అందజెయ్యాలి. మర్యాదగా ప్రవర్తించాలి. ఈ హోటల్‌కి ఉన్న పేరు నిలబెట్టాలి..." అన్నాడు నగజతనయరావు.
కొత్తగా ఉద్యోగంలో చేర్చుకుంటున్న వ్యక్తికి ఆ రకంగా సూచనలు ఇయ్యడం ఎవరికయినా సహజమే.
"నన్ను ఈ రకంగా ఆపదలో ఆదుకుంటున్న మీరు నా పాలిట భగవంతుడే. ఈ హోటల్‌కి ఇప్పుడున్న పేరు నిలబడేలాగా, నాకు చేతనైతే ఇంకా మంచిపేరు వచ్చేలాగా చేస్తాను తప్ప నాకు... ఇంతగా చదువుకున్న నాకు ఈ ఉద్యోగం ఇచ్చినందుకు మీరు ఏ రకంగానూ




## పొరబాటు

ఖైదీని విడుదలచేస్తూ చెప్పాడు జైలర్.
"ఇప్పుడు చేసిన పొరబాటు మళ్ళీ మళ్ళీ చేయకు. తెల్సిందా?"
తలొంచుకుని బరువుగా చెప్పాడు ఖైదీ— "మీరు నిజం చెప్పారు సార్. ఈసారి ఇనప్పెట్టెలు బద్దలు కొట్టటానికి వెళ్ళినప్పుడు చేతికి గ్లవుసెస్ లేకుండా చస్తే పోను" సీరియస్‌గా అన్నాడు.

కె.వెంకటరామ అక్కయ్య
(కంకిపాడు)

## కోడికూర






## విశ్వనాథ్‌ను గౌరవించే విజయశాంతి

'అట్టా సూడమాకయ్యా' అంటూ స్వయంకృషిలో తన నటనతో ఆకట్టుకున్న ఉత్తమనటి విజయశాంతి తెలుగులో విజయవంతమైన 'స్వాతిముత్యం' చిత్ర

## దర్జా



బస్ ఎక్కిన కాంతం కయ్యిమంది కాంతారావు మీద.

''కళ్లు కన్పించలా? సీటుమీద జేబురుమాలు వేసాను. దర్జాగా కూర్చుంటావా? లే ముందు''

''చాలు చాల్లే వూరుకోమ్మా. నీ కంటే ముందు బస్‌టాప్ మీద టవల్ పరిచి బస్‌లో మొత్తం సీట్లన్నీ రిజర్వ్ చేసుకున్నా. మారు మాట్లాడక వెళ్లు—'' కాలుమీద కాలేసుకుంటూ మరీ చెప్పాడు—కొంటెగా.

కె. వెంకటరామఅక్కయ్య
(కంకిపాడు)

అసంతృప్తి చెందకుండా పనిచేస్తాను...'' అన్నాడు చంద్రమోహన్ స్థిరంగా.

నగజతనయరావు ఆనందంగా చూసేడు అతని పంక.

''వెళ్ళు రేపట్నుంచి పనిలోకి రా...'' అన్నాడు.

వినయంగా నమస్కరించి శెలవు తీసుకున్నాడు చంద్రమోహన్.

అతనికి సంతోషంగా ఉంది. చాలా సంతోషంగా ఉంది.

ద్వారా హిందీ రంగానికి కూడా పరిచయం అవుతోంది. కె. విశ్వనాథ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో తన అనుభవం గురించి చెబుతూ టి. కృష్ణగారి స్కూలు నుండి వచ్చిన నేను 'కళాతపస్వి' కె. విశ్వనాథ్ దర్శకత్వంలో నటించడం కొత్తగా వుంటుంది. నాకు వారి దర్శకత్వంలో ఇది రెండో చిత్రమైనా వారి వద్ద నుండి నటనలో నేర్చుకోవలసింది ఎంతో ఉంది.

వారి దర్శకత్వంలో నటిస్తున్నపుడు నేను ఇప్పుడిపుడే కొత్తగా చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించిన నటిని మాత్రమే అనే ఫీలింగ్ కలుగుతుంది. హిందీలో గ్లామరస్ కారెక్టర్స్‌లో నటించే అవకాశాలు వచ్చినా తిరస్కరించి, 'స్వాతిముత్యం' హిందీ చిత్రంలోనే నటించేందుకు అంగీకరించానంటే విశ్వనాథ్‌గారి దర్శకత్వంపై నాకంత నమ్మకం వుంది' అన్నది విజయశాంతి.

కలెక్టర్ పదవి లభించినంత ఆనందంగా ఉంది.

వచ్చిన ఆ ఉద్యోగం చిన్నది కావచ్చు. ఎక్కువ సంపాదన లేనిది కావచ్చు. అయినా... అయినా...

తనకూ ఒక ఉద్యోగం ఉందనీ, రేపట్నుంచి ఖాళీగా ఇంట్లోనే కూర్చుంటూ గోళ్ళు గిల్లుకోవాల్సిన అవసరంలేదనీ, ఎంతోకొంత వచ్చే ఆ సంపాదన ఇంటి ఖర్చుకి పనికి వస్తుందనీ అతని ఆనందం.

ఇల్లు చేరుతూనే తండ్రితో అన్నాడు.

''మీ దీవెన ఫలించింది. చిన్నదే అయినా ఒక ఉద్యోగం దొరికింది. గాలిలో తేలుతూ అలసిపోతున్న నాకు కనీసం ఒక కాలు భూమిమీద పెట్టు కోగలుగుతున్నాను. ఇలాగే కొంతకాలం సాగితే... రెండు కాళ్ళూ నేలమీద ఆన్చుకోగలుగుతాను...''

పున్నయ్యగారు సంతోషించారు.

''శుభం... అంతా ఆ భగవంతుని దయ. ఇంతకీ ఎక్కడ దొరికింది ఉద్యోగం? ఏం ఉద్యోగం అది?'' ప్రశ్నించారు.

తన ఉత్సాహంమీద కొంచెం నీళ్ళు చిలకరించినట్లు అయ్యింది చంద్రమోహన్‌కి. అందుకు కారణం అతనికి సర్వరు ఉద్యోగంమీద చిన్నచూపు వుండటం కాదు... ఆ నిజం తెలుసుకుని తల్లిదండ్రులు భరించగలరా అన్న సందేహం...

అందుకే తెలివిగా...

''వివరాలు అడక్కండి. చెప్పవల్సిన సమయం వచ్చినప్పుడు నేనే చెప్తాను.. మీరు అడగకుండా... ఒక్కటి మాత్రం నిజం... అదేం కాని పని కాదు. ఆ సంపాదన అక్రమం కాదు...'' అన్నాడు.

పున్నయ్యగారు రెట్టించి అడగలేదు. అందువల్ల ప్రయోజనం వుండదని తెలుసు. అందుకే మౌనంగా వుండిపోయారు. ఎక్కడో ఏదో లొసుగు ఉందని మాత్రం అర్థం అయింది. ఆ సంపాదన అక్రమం కాదని కొడుకు మాట ఇచ్చాడు కనుక తృప్తిగా నిట్టూర్చి ఊరుకున్నాడు.

నిజమే... అంతకంటే చెయ్యగలిగేది కూడా ఏమీ లేదు.

* * *

చంద్రమోహన్ రోజూ వెళ్ళి ఉద్యోగం చేస్తున్నాడు.

అతనిలో ఇప్పుడు నిరాశ లేదు. నిజం చెప్పాలంటే నూతనోత్సాహంతో ఉన్నాడు.

''బాబూ... నువ్వు ఉదయం అనగా వెళ్ళిపోయి రాత్రి ఎనిమిది దాటిన తర్వాత వస్తున్నావు. ఉద్యోగంలో శ్రమ ఎక్కువ లేదు కదా...'' ఆప్యాయంగా అడిగారు పున్నయ్యగారు కొడుకుని.

చిన్నగా నవ్వేడు చంద్రమోహన్.

''శ్రమ అన్నది ప్రతి పనిలోనూ వుంటుంది నాన్నా... కొన్నింట్లో ఎక్కువ. కొన్నింట్లో తక్కువ. అంతే తేడా...'' అన్నాడు.

''ఇప్పుడు నువ్వు చేస్తున్న ఉద్యోగం నువ్వు వెళ్ళబోయే ఇంటర్‌వ్యూలకు ఆటంకం కారాదు బాబూ...''

''కాదు... కాబోదు... రాత్రిపగాల ఇంటర్‌వ్యూ కోసం ప్రిపేర్ అవుతున్నాను. ఇంతకంటే మంచి ఉద్యోగం చెయ్యాలన్న ఆశను సఫలం చేసుకుందుకు చేసే ప్రయత్నాలలో ఎలాంటి లోపం ఉండదు.'' అన్నాడు.

తృప్తిగా నిట్టూర్చాడు ఆయన.

''ఏమిటో...కుంటివాడినై ఇంట్లో పడివున్నాను. లేకపోతే నేను కూడా ఏదో చిన్న ఆధారం వెతుక్కుంటే వేడినీళ్ళకు చన్నీళ్ళుగా....''

''బాగుంది... కష్టపడినన్ని రోజులూ కష్టపడ్డారు. ఇప్పుడు మీరు విశ్రాంతి తీసుకోండి...'' కొడుకు మాటలకు తల ఊపి ఊరుకున్నారు కానీ.. తనకు ఈ ప్లాస్టర్ ఎంత త్వరగా విప్పుతారా... మళ్ళీ తను ఎంత త్వరగా ఆ ఉద్యోగం లోకి చేరుతాడా అన్న ఆత్రం కొడుకు ముందు ప్రదర్శించలేదు.

ఎదురుచూసిన రోజు రానే వచ్చింది.

చంద్రమోహన్ స్వయంగా తండ్రిని హాస్పిటల్‌కు తీసుకువెళ్ళి ప్లాస్టర్ విప్పించాడు.

ఎముక అతుక్కుంది.

పున్నయ్యగారు సంతోషించారు.

అతుక్కున్న ఎముక తమ జీవితంలోని చిరుగుల్ని అతికించి వేస్తుందన్న ఆశ ఆయనలో చోటుచేసుకుంది.

బడిపంతులుగా పనిచేశాడు కనుక రిటైరు అయిపోయినా కొన్ని ట్యూషన్లు సంపాదించుకుని కొంత సంపాదించుకోవాలనే ఉద్దేశంతో అందుకు ప్రయత్నించారు కానీ చిత్రంగా ఎవ్వరూ ఆయన చేత చదువు చెప్పించుకుందుకు ముందుకు రాలేదు.

అందుకు ఆయన ఆశ్చర్యపోయినా, తర్వాత అసలు విషయం తెలుసుకుని బాధపడ్డారు. ఆరిపోయిన దీపం దగ్గరకు పురుగులు రావు...

ఆయనకు ఉద్యోగం లేదు కనక ఆయన దగ్గర ట్యూషన్ చెప్పించుకున్నందువల్ల ఎలాంటి ప్రయోజనం వుండదని విద్యార్థులు గ్రహించేరు కనుక

### మేకప్




రాగతి పండరి

ఆయన్ను ఎవరూ పలకరించలేదు.

స్కూల్లో పాఠాలు చెప్పే పంతుళ్ళు తమ ట్యూషన్ విద్యార్థులకు పరీక్షల్లో రాబోయే ప్రశ్నలు చెప్పడం ఎలా రాసినా బాగా మార్కులు వెయ్యడం చేస్తారు. ఈయనవల్ల ఆ ఉపయోగాలు ఉండవు మరి!

అందుకే... మరొక చిన్న ఉద్యోగం సంపాదించుకున్నారు. ఈ కాలు విరగడంతో అదీ దూరం అయింది.

ఇపుడు తనకు బాగైంది కనుక మళ్ళీ ఆ ఉద్యోగంలో చేరాలి.

తన కోసం ఇన్నాళ్ళూ ఆ ఉద్యోగం ఖాళీగా వుంటుందని ఆశించడం చాలా దురాశ అయినా ప్రయత్నించాలి.

మరొక నాలుగు రోజులు విశ్రాంతి తీసుకున్నారు.

పంచాంగం తెరిచి ఏ రోజు మంచిదో చూసుకుని... ఆ రోజు రానిచ్చి... ఉదయం పదిగంటల ప్రాంతంలో ఇంట్లోంచి బయటకు వచ్చారు.

రెండు నెలలుగా ఇంట్లోనే పాతుకుపోయిన ఆయనకు ఇలా నడవడంలో కొత్త అనుభూతి కల్గింది.

ఆ ఊళ్ళోకి మొదటిసారి అడుగుపెట్టిన వాడిలాగ పరిసరాలు అన్నీ తీరిగ్గా చూసుకుంటూ నడుస్తున్నారు. అరగంట తర్వాత ఆయన గతంలో పనిచేసిన చోటుకి చేరుకున్నారు. అక్కడే ఎదురైన యజమానికి వినయంగా నమస్కారం చేశారు. అతను పున్నయ్యగారిని చూస్తూనే—

"భలేవారండీ... చేస్తున్న ఉద్యోగం అకస్మాత్తుగా మానేసి వెళ్లిపోయారు. ముందుగా చెప్పవచ్చు కదా... అలా చెప్పనందువల్ల నాకు కాస్త ఇబ్బంది కల్గింది..." అన్నాడు.

"క్షమించాలి అందుకు మన్నించమని వేడుకుంటున్నాను. రోడ్డు ప్రమాదంలో నా కాలు విరిగింది. బాగైన తర్వాత.. ఇదిగో... ఇపుడు వచ్చాను..." అన్నారు వినయంగా.

"బాగుంది... కనీసం మీ ఇంట్లో వాళ్లచేత కబురు చేయించవచ్చుగా..." ఏం జవాబు చెప్పాలో తోచనట్లు మౌనం వహించారు.

"చెప్పండి... కనీసం కబురు అయినా ఎందుకు పంపలేదు?" రెట్టించి అడిగాడు అతను.

"నేను చేస్తున్న ఉద్యోగం ఏమిటో నా వాళ్లకు తెలియకూడదని కబురు చెయ్యలేదు. యం.కాం ప్యాసై నిరుద్యోగిగా వున్న నా కొడుకు నన్ను అడిగేడు కూడా. నేను మానిన ఉద్యోగం తను చేస్తానని... అందుకు ఇష్టంలేక ఆ ఉద్యోగంలో మరొకర్ని నియమించారని అబద్ధం చెప్పాను..." అన్నారు పున్నయ్యగారు. మాట్లాడలేదు అతను.

"ఆ ఉద్యోగం ఇప్పుడు చేస్తాను..." అన్నారు ఆయన.

"మీరు మీ అబ్బాయితో చెప్పిన అబద్ధం నిజం అయింది. ఆ ఉద్యోగం మరొకరికి ఇచ్చేశాను... క్షమించండి... ఇంతదూరం శ్రమపడి వచ్చారు కనుక... అక్కడ కూర్చోండి టిఫిను, కాఫీ తీసుకుని వెళ్దురుగాని..." అని చెప్పి ఏదో పనివున్నట్లు లోపలకు వెళ్లిపోయాడు అతను.

నిరాశచెందిన పున్నయ్యగారు ఒక కుర్చీలో కూర్చున్నారు, తలవంచుకుని. అప్పుడే అక్కడకు వచ్చిన ఒక యువకుడు పున్నయ్యగారితో.

"ఏం కావాలి సార్... ఇడ్లీ, వడ, ఉప్మా, పూరీ, పెసరట్, ఊతప్పం, దోశ..." అని గడగడా లిస్టు చదువుతూ తలఎత్తిన పున్నయ్య గారి వంక చూసి ఆశ్చర్యపోయాడు కొంచెం బెదిరాడు.

ఆ యువకుడు... చంద్రమోహన్. పున్నయ్యగారి పెదాలు అస్పష్టంగా 'బాబు..." అని గొణిగాయి. అంతవరకూ పున్నయ్యగారితో మాట్లాడి లోపలకు వెళ్లిన నగజతనయరావు బయటకు వచ్చి పున్నయ్యగారితో.

"ఈ కుర్రవాడికే మీ జాగాలో ఉద్యోగం ఇచ్చాను..." అన్నాడు. అది విని చంద్రమోహన్ ఉలిక్కిపడ్డాడు.

నగజతనయరావు చంద్రమోహన్ వంకచూసి.

"ఈయనకు ఏం కావల్సినా ఇయ్యి... బిల్లు రాయకు... పాపం... బాగా కష్టాల్లో వున్న మంచి మనిషి" అని చెప్పి కౌంటర్లోకి వెళ్లి కూర్చున్నాడు.

చంద్రమోహన్ కాళ్లు సన్నగా వణికాయి. అక్కడ వుండలేక పోతున్నట్లుగా గబగబా లోపలకు వెళ్లిపోయాడు. పున్నయ్యగారి గుండెల్లో సూదిబాణాలు దిగాయి. ఎదురుగా వున్న మంచినీళ్ల గ్లాసు ఖాళీచేశారు.

ఆయన చెవుల్లో సప్త సముద్రాల ఘోష... ఆయన ఛాతీమీద రంపపుకోత...

ఆయన శరీరం అంతా గజగజా వణికింది. కళ్లు చెమర్చాయి. మెదడులో భారీ కంపనాలు పుట్టుకువచ్చాయి.

వాడు... తన కొడుకు...

చదువులో వెనుకపడనివాడు. ప్రతీక్లాసూ మంచి మార్కులతో ప్యాసైనవాడు... వాడికి డిగ్రీ చేతికి వచ్చిననాడు తను సంబరపడిపోయాడు.

ఎన్నో కలలు కన్నాడు. వాడి మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు. ఇన్నిరోజులుగా ఆ ఆశ తీరనందుకు నిరాశపడకుండా ఇంకా మంచిరోజులు వస్తాయన్న ఆశతో ఎదురుచూస్తున్నాడు. కానీ... ఏమైంది... ఇపుడు ఏమైంది?

అవన్నీ కుప్పలుగా కూలిపోయాయి. అవన్నీ గాలికి ఎగిరిపోయాయి.


అవన్నీ బూడిదగా మారిపోయాయి.

వాడు కలెక్టరు కావాలనీ తనకు కనకాభిషేకాలు చెయ్యాలనీ దురాశకుపోకుండా అర్హతకు తగిన ఉద్యోగం ఏదో సంపాదించుకుంటాడనీ తనకు ఈ వయసులో



## ట్యూషన్


తల్లికి నేరంగా చెప్పాడు తనయుడు.
"నాన్న నా హోంవర్క్ అంతా తప్పులు చేస్తున్నారమ్మా. మేడమ్ నన్ను బాగాకొడుతోంది ప్రతిరోజూ"
"సర్లే వచ్చే ఫస్టు నుంచి ట్యూషన్‌కు పంపిస్తాలే"
"ఎవర్ని?"
"నాన్నను"
—కె.అచ్యుతరామరాజు (తూరంగి)



## శోభన్‌బాబు రిటైర్‌మెంట్

*గత నవంబర్ 14తో నేను చిత్రసీమలోకి నటుడుగా ప్రవేశించి ఇరవై ఆరు సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇరవై ఆరు సంవత్సరాలు*

జుట్టు





### డ్యూటీ

"డాడీ డాడీ నా పెన్ను పోయింది" అయిదేళ్ల బాబ్జీ ఏడుస్తూ అన్నాడు నాన్నతో.

"అలాగా? ఓ కంప్లయింట్ రాసివ్వు. చూద్దాం" అన్నాడు యస్సయి డ్యూటీ భాషలో.

—కె.పద్మాగౌడ్ (జగిత్యాల)

రెక్కలు ముక్కలుచేసుకోవల్సిన అవసరం వుండదనీ ఆశించాడు. కానీ... ఇదేమిటి... ఎంత ఘోరం. వచ్చిన వాళ్లకు 'దోశకావాలా... ఇడ్లీ కావాలా... అని అడుగుతూ అవి తెచ్చిపెడుతున్న ఉద్యోగం...

ఆ ఉద్యోగం తనే చేశాడు కానీ బాధ కలగలేదు. ఎందుకంటే కొడుకుకి వున్న అర్హత కంటే తనకు వున్నది తక్కువ కనుక...

తను భగవంతుడిని ఏమీ కోరరాని కోరిక కోరలేదు. లక్షలకు అధిపతిని చెయ్యమని వేడుకోలేదు. కోట్లకు పతిని చెయ్యమని ప్రార్థించలేదు. తన కొడుక్కి అర్హతకు తగిన ఉద్యోగం దొరికేలా చెయ్యమన్నాడు. అంతే.. కానీ ఆ దేముడు కూడా తనకు వెన్నుపోటు పొడిచాడు. చిన్నగా మూలిగేడు ఆయన.

ఇక అక్కడ వుండలేనట్లుగా లేచినిలబడి తడబడుతున్న అడుగులతో నీరసంగా అడుగులు వేస్తూ కౌంటర్ దగ్గర బిజీగా వున్న నగజతనయరావుతో మాట మాత్రం కూడా చెప్పకుండా మెట్లదాకా వచ్చారు. ఒక్కసారి వెనక్కు చూశారు.

ఎవరికో దోశ అందిస్తున్న చంద్రమోహన్ కన్పించాడు.

కళ్లు తడికాగా పంచె పైకొంగుతో కళ్లు తుడుచుకున్నారు. ఆ కళ్లు వర్షించినవి కన్నీళ్లు కాదు.... రుధిరం...

రుధిరం కార్చిన ఆ కళ్లను మరొకసారి తుడుచుకుని రోడ్డుమీదకు వచ్చారు పున్నయ్యగారు! ✽

పూర్తయ్యాయంటే నాకే ఎంతో ఆశ్చర్యంగా వుంది. నా యాభయి అయిదవ ఏట రిటయిర్ అవుతాను. ఇప్పుడు నా వయసు యాభై సంవత్సరాలు. యాభై అయిదవ ఏట రిటైరయి నాకు నేనే రివార్డ్ ఇచ్చుకోవాలనుకుంటు న్నాను. రిటైరయిన తర్వాత నటుడుగా నా అనుభవాలు, జీవిత సత్యాలు ఒక గ్రంథంగా రాస్తాను. తీరికవేళల్లో నాకుతోచింది రాస్తుంటాను. ఈ చిత్రమైన చిత్రపరిశ్రమలో నేను ఎన్నోవింత అనుభవాలు, చేదు అనుభవాలు ఎదుర్కొన్నాను అన్నారు అందాల కథానాయకుడు శోభన్‌బాబు.


## ఆంధ్రభూమిలో ఇవిగో— మీరు మెచ్చే సీరియల్స్

* లవ్ ఎ ఫయిర్
* కోడాల కోడాల కొడుకు పెళ్ళామా
* మృత్యుగహ్వరం
* లేడీ డాక్టర్
* సొరాజ్జెం వొచ్చేసింది
* పెళ్ళీ పెటాకులూ
* టాప్ సీక్రెట్
* అద్దంలో శత్రువు
* అమ్మా నాన్నల పెళ్ళి

## ✽ నచ్చే రచయిత(త్రు)లు ✽

ఇలియాస్ జ్యోత్స్న *
చక్కిలం విజయలక్ష్మి *
చిట్టూరెడ్డి సూర్యకుమారి *
కె.వి.కృష్ణకుమారి *
విజయలక్ష్మీ మురళీధర్ *
అడివి సూర్యకుమారి *
వంగల మోహన్‌కుమార్ *
ఎమ్.జయశ్రీ *
సి.ఆనందారామం *